# దొంగలకు దొరకనిది



ఇందుమూర్తి సత్యాన

ఈ కొండలూ, లోయలూ బాగుంటయ్యని కొంతమంది చెబితే, విజంగానే బాగున్నట్లయితే, తర్వాతి సినిమా యీ ప్రాంతంలోనే తీద్దాం అనే ఉద్దేశంతో ఆటు వెళ్ళాను. ఉదయం ఒక్కడినే కార్లో బయల్దేరి వెళుతూంటే, విజంగానే అక్కడ యింకా మనుష్యుల ప్రభావం ఎక్కువగా పడవందు వల్లనేమో అంతా మనోహరంగా, సుందరంగా ఉండి, ఆహ్లాదాన్ని కలిగించసాగింది.

ఎంతసేపు ఆ పరిస్థితిలో ఉన్నానోగాని దాహం అనిపించి చూసుకొంటే టైము పదకొండు దాటుతూంది. ఎండ కొద్దిగా తీవ్రవౌతుందప్పుడే. వాటర్‌బాగ్‌లో చూద్దామగదా ఒక్క చుక్క నీరైనా కవిపించలేదు.

దగ్గర్లోనే ఏదో కొండవాగు గల గల వినిపిస్తూంటే కారు ఆపి దిగాను. మామూలప్పుడైతే నేనేమిటి, యిలా ఎక్కడబడితే అక్కడ, ఏదిబడితే అది తాగేయడమేవిటనే అహం అడ్డొచ్చేదేమోగాని, ఆ ప్రకృతి నాలోని సహజగుణాల్ని మేల్కొల్పిందేమో. నాకు తెలియకుండానే అటుకేసి సాగాను.

కొంత దూరం వెళ్ళగానే వినిపించిందా ధ్వని. యిప్పుడాలోచిస్తే, ఏదో ఉదాహరణలిచ్చి దాన్ని కొంతవరకు వివరించగలనేమోగాని, అప్పుడు – ఆ ధ్వని విన్న క్షణం నాలో ఆలోచనలన్నీ నశించినై. ఏంచేస్తున్నానో, అసలు నేనెవర్నో కూడా నాకు తెల్సి ఉండదా క్షణంలో. అలా నడుస్తూ ఆ ధ్వని బయల్దేరుతూన్న వైపు సాగిపోయాను. ఎలాగో చేరుకొన్నానా ప్రదేశానికి.

అక్కడ – సెలయేరు పక్కనే పచ్చని పచ్చిక. అంత ఎండలోనూ చల్లని నీడనిస్తూ రావిచెట్టు. దానికింద పెద్దబండ. బండమీద అతను! అతని చేతులలో మురళి!! మురళికి దగ్గరగా పెదాలు.

మనసులోని భవాలను, అనుభూతులను వెల్లడించే ప్రతీదీ భాషే! కాని రమ్యంగా, సొంపుగా తెలియజెప్పేది కళ. కొన్ని భావాలను, అనుభూతులను ఏ భాషలోనూ, ఏ కళతోనూ తెలియజేయలేము. వాటి వనుభవించిన మరో మనసు మాత్రమే అర్థం చేసుకోగలుగుతుంది.

అప్పటి నా మనఃస్థితి అదే. అతను వినిపించే ధ్వని అలాటిదే. ఆ పరిసరాలూ, ఆ పరిస్థితి అంత గమ్మత్తయినవే. నేనే కాదు, మేతకు వచ్చిన పది పదిహేను పశువులూ పడుకొనో, నించోనో అతనికేసే మోరలెత్తి చూస్తూ నిస్పందేహంగా – అతను ప్రదర్శిస్తున్న కళనే ఆస్వాదిస్తున్నాయి.

నా మనసు ఆనందంతో గంతులేస్తోంది. నాకు తెలుసు, నూటికో కోటికో ఒక జీవికే యింత అదృష్టం వరిస్తుందని. అందుకే చెవులొప్పగించి వింటున్నాను, చెవిటివాడిని కానందుకు నన్నభినందించుకొంటూ. నా జీవితంలో నిస్పందేహంగా నేను విన్న మనోహర ధ్వని అదే.

అతనెందుకో అకస్మాత్తుగా మురళి ఊదడం ఆపేశాడు. పశువులు తిరిగి మేతకుపక్రమించినై. వాటికి అలవాటేనేమో యీ పరిణామం. నాకు మాత్రం అలా ఆగిపోవడంవల్ల చాలా బాధవేసింది.

అతనికేసి పరిశీలనగా చూసాను. పదహారేళ్ళంటాయేమో. సన్నగా, పొడుగ్గా, మెరికలు తిరిగిన కండలతో, ఎర్రగా ఉన్నాడు. ఒంటిమీద గోచీ తప్ప ఏమీలేదు. ఉంగరాలు తిరిగిన రాగిజుట్టు, విశాలమైన

పదురు, దట్టమైన కనుబొమ్మల క్రింద వింత కాంతితో చిన్న కళ్ళు, పొడవైన ముక్కు, గుబురు మీసాలు, ఎర్రని చిన్న పెదాలు, బిగించి పట్టుకున్న గడ్డం, పొడవైన మెడ... ఎవరితను!

అదే అడిగాను.

నవ్వాడు మనోహరంగా. తెల్లని పలువరస మెరుపులా మెరిసింది.

'పశువుల కాపరి' అర్థంలేని నా ప్రశ్నకు నాకే సమాధానం స్ఫురించింది.




"ఎవరు నేర్పారు మురళి వాయించడం ?" అడిగాను తిరిగి.

"మురళి వాయించడం నేర్పుతారా!" నవ్వాడు.

ఔను! చేపకు ఈదడం, నెమలికి ఆడటం, పక్షికి ఎగరడం నేర్పుతారా!

"నిన్నేమని పిలుస్తారు ?" అడిగాను.

"బిల్లా"

"బిల్లా! నీకు అమ్మా, నాన్నా ఉన్నారా ?"

"లేరుగా!"

"ఎవరున్నారు ?"

"లేనివాళ్ళు తప్ప మిగిలిన వాళ్ళంతా ఉన్నట్టేగా!"

"నాతో వచ్చెయ్."

"ఎందుకు ?"

"నువ్వు మురళి బాగా వాయిస్తావు."

"బాగా ఏమిటి ? బాగా ఉండటం, లేక పోవడం ఉంటయ్యా యిందులో!"

"ఆఁ! ఆ విషయం తెలియక పోవడంవల్లనే అంత బాగా వాయించ గలుగుతున్నావు."

"ఏమో! నాకర్థం కావడంలేదు."

"పోన్లే! నాతో వచ్చెయ్. పశువులూ, కొండలూ వినడానికేనా నీ కళంతా! రా! నిన్ను సినిమాలో తీసుకొంటాను. నీతో ప్రోగ్రాంస్ యిప్పిస్తాను. లోకంతో సలాములు చేయిస్తాను" ఆవేశం రెచ్చిపోయింది నాలో.

"నాకిక్కడే బాగుంది. నేనెటూ రాను."

"ఛా! అదేం మాట! నీ కళంతా యిలా వ్యర్థం చేస్తావా ?"

"మీ మాటలు, అసలు నేనెందుకు, ఎక్కడికి రావాలో నా కర్థంకావడం లేదు. నా మురళి నేను వాయించుకొంటే ఎవరో ఎందుకు వినడం ? నాకెందుకు అందరూ సలాములు చేయడం ?"

"నీ కవసరం లేదు సరే! నీ కళ విని ఆనందించాలి లోకమంతా."

"వినాలంటే ఆ లోకాన్నే యిక్కడకు రమ్మనమను. నేను నా తృప్తికోసం మురళి ఊదుతున్నాను. నీ లోకం కోసం కాదు."

"అది స్వార్థం! కళాకారుడు జాతి సొమ్ము. నీకు స్వార్థం ఉండకూడదు."

"నువ్వు చెప్పేదానికి అర్థం లేదు. ఆ మాటలు అనవసరం. నీకు దప్పికగా ఉంది కదూ?"

నా దప్పిక నాకు గుర్తొచ్చింది! అతను తన ఆనప బుర్రలోని చల్లగా, తియ్యగా ఉన్న నీరు నాకు పోసాడు. తన చద్దిమూట విప్పి, వద్దన్నా ఆవకాయ, పెరుగు వేసిన అన్నం పెట్టాడు.

యిప్పుడు అతను నాకు చాలా సామాన్యంగా, అడవి మనిషిలా కనిపించసాగాడు.

కాసేపటికి తన మురళి తీసి తిరిగి ఊద సాగాడు. మళ్ళా అదే విచిత్రం! ఎన్ను నేనే మరచిపోయాను. మురళి వాయిస్తుండగా అతన్ని తదేకంగా చూసాను. నిష్ణాతులైన కళాకారుల కళ్ళలో కనిపించే గర్వం, తీవి, వెలుగు కనిపించాయి అతని కళ్ళలో.

కొంతసేపటికి ఆపేసాడతను తన కళా ప్రదర్శన. ఈ లోకంలోకి వచ్చాను నేను.

తర్వాత చెప్పాడు --

తను ఎనిమిదేళ్ళుగా యిలా యీ మురళినే ఉపయోగిస్తున్నాననీ, తన చిన్నతనంలో యిలా పశువులు మేపుతుండగా, ఎవరో కొండదొం తన దగ్గరకు దప్పికతో వచ్చి, తనిచ్చిన నీరు తాగి, తనకీ మురళి బహూకరించాడనీ, ఈ మురళి తనకు ఎక్కడలేని సుఖ సంతోషాలను ప్రసాదిస్తుందనీ, దానిని పోగొట్టుకోవద్దని చెప్పాడనీను.

నా కప్పుడు అర్థమైంది, ఈ సామాన్య యువకుడికి అంత కళ ఎలా అబ్బిందో. యిది అతని చేతిలోని మురళి మహాత్మ్యమేగాని, అతని ఘనత ఏమీకాదని. ఈ మురళి కూడా కొండ దొరలు ప్రదర్శించే విద్యలనించి ఉద్భవించిన మరో అద్భుతమనీను.

ఈ మూర్ఖ కళాకారుడు లోకం మధ్యలోకి స్వార్థంతో రాకుండా వున్నందుకు, ఆ వాద్యం తస్కరించి మరో కళాకారుణ్ణి తయారుచేయడానికే నిశ్చయించుకొన్నాను.

"నాతో వస్తావా? ఒక్కసారిరా! నీ కక్కడ బాగా లేకపోతే తిరిగి వచ్చేద్దువుగాని" ఆఖరిసారి అడిగాను.

"ఈ కొండలు, లోయలూ, నా పశువులు బంధువులు కాకపోయినా, నా యీ మనుషులు — యింతకన్నా నాకు తృప్తిని, ఆనందాన్ని కలిగించేవి ఏవీ లేవు. వున్నా వాటి కోసం పరుగులు తీయను, నాకొద్దు" ఖచ్చితంగా చెప్పేశాడతను.

"నాకు మంచినీళ్ళు కావాలి" అడిగాను.

అతను అనపబుర్ర తీసి చూశాడు. అందులో నీళ్ళు అయిపోయాయని నాకు ముందే తెలుసు.

"ఉండు! వాగు దగ్గరకెళ్ళి తెస్తాను" అంటూ లేచాడతను.

"నీ మురళి నా కిచ్చిపో! కాలక్షేపానికి వాయిస్తూంటాను" అడిగాను అతను ప్రతిధ్వనించకుండా జాగ్రత్త పడుతూ.

## దొంగలకు దొరకనిది

"నీవూ ఊదగలవా? యింత సేపూ చెప్పలేదేం!"

"ఏదో! నీలా మాత్రం సృష్టిలో ఎవరి వల్లా కాదు."

అతను నవ్వుతూ తన మురళి తీసి నాకిచ్చి వెళ్ళిపోయాడు. దాన్ని తీసుకొని అత్యంత వేగంగా, నా జీవితంలో మొదటిసారి, ఆఖరిసారిగా, దొంగతనం చేస్తున్న ఆరాటంలో నా కారు చేరుకొన్నాను.

* * *

"మీరు చెబితే నిజమే అనుకొన్నా. ఈ మురళి ఏ మంత్రంతోనూ, తంత్రంతోనూ తయారుచేసింది కాదు. మామూలు వెదురు కొమ్మతో చేసిందే" అంటూ నవ్వాడు నెడుంజెళియన్.

అతను నా చిత్రాలకు సంగీత దర్శకత్వం వహిస్తుంటాడు. స్వతహాగా గొప్ప కళాకారుడు. రావడం రావడం యితని దగ్గరకే వచ్చి, నేను తెచ్చిన మురళి, నే చూసిన యువకుని గురించి కథలా చెప్పేశాను. అతను అలవాటులేని వాద్యంతో కాసేపు తంటాలు పడి, చివరికెలాగో కాసేపు దానిని పలికించి నవ్వుతూ ఆ మాటలు చెప్పాడు.

"నీ వేమీ పొరపడటం లేదుగదా! నిజమేనా! మరోసారి ప్రయత్నించు" అన్నాను నిరాశగా.

"ఎన్నిసార్లు ప్రయత్నించినా అంతే! కళాకారుని గొప్పేగాని, ఈ వాద్యంలో అదనంగా కల్పించబడ్డ సౌకర్యమేమీ లేదు."

"అరే! అనవసరంగా అతని దగ్గర్నించి ఎనిమిదేళ్ళు ప్రాణ సమంగా దాచుకొన్న వస్తువు తస్కరించానే. అతనెంత బాధపడుతున్నాడో! అతను రేపట్నించి ఎలా గడుపుతాడు?" బాధపడ్డాను.

"మహా చక్కగా గడుపుతాడు, నిమిషంలో మరో మురళి తయారుచేసుకొని. మీరెక్కడ తనను లాక్కువస్తారోనని ఓ కథ అల్లి మీకు మస్కా కొట్టాడు. అతనను కొన్నట్టే అతన్ని కాక, అతని మురళిని పట్టుకొచ్చారు. ఎవడో తెలివైన ఘటం" అంటూ గలగలా నవ్వాడు నెడుంజెళియన్.

"అంతేనా!" అంటూ చేసేదిలేక నేనూ నవ్వాను.

* * *

తర్వాత నెలకనుకొంటాను, ఆ ప్రాంతంలో సినిమా తియ్యడానికే నిశ్చయించుకొని, మా యూనిట్‌లో కొంతమంది ముఖ్యులతో, ఒక కారులో బయల్దేరాను, వారికి ముందుగా ఆ ప్రదేశాలు చూపుదామని.

"నేనూ వస్తా సరదగా" అన్నాడు నెడుంజెళియన్.

కాని నాకు తెలుసు, నేను చెప్పిన యువకుణ్ణి చూద్దామనే అతను బయల్దేరాడని.

ఉపయోగపడని దొంగసొమ్ము తిరిగి యిచ్చేద్దామని ఆ మురళి తీసుకొన్నాను బయల్దేరేటప్పుడు.

* * *

మా యూనిట్‌ను గెస్ట్‌హౌస్‌లో వదలి, 'సాయంత్రం సైటు చూడ్డానికి వెళ్దాం రెస్టు తీసుకోమ'ని, ఆ మధ్యాహ్నం నేనూ నెడుంజెళియన్ బయల్దేరాం.

దాదాపు కొండవాగు దగ్గరకు వచ్చినా, నేనూహించిన మురళీగానం నాకు వినిపించలేదు. దారి తప్పానా? అని అనుమానం కలిగినా, నాకు కొన్ని కొండ గుర్తుల మూలంగా సరిగ్గానే వస్తున్నట్లు అనిపించి చివరికా ప్రదేశాన్ని చేరుకోగలిగాను.

కాని అక్కడి దృశ్యం చూసి, నేనూ, నాకంటే ఎక్కువ నెడుంజెళియన్ నిర్ఘాంతపోయాం.

అక్కడ ఉన్న పది పశువులలో కొన్ని పిచ్చెత్తినట్లు కుమ్ముకుంటుంటే, కొన్ని నేలమీద గిట్టలతో కొట్టి దుమ్ము లేపుతున్నై. కొన్ని అలాగే పడుకొని దీనంగా చూస్తున్నాయి అతన్ని!

అతను ... ఒక నెలలో మనుషులలో అంత మార్పొస్తుందని ఎవరు చెప్పినా నమ్మేవాణ్ణి కాదు. అస్థిపంజరానికి చర్మం అంటించినట్లున్నాడు. జుట్టు సగం వూడిపోయింది. కళ్ళు గాజా గోళీల్లా అయి లోపలకి పోయాయి. ర్యం బుగ్గలుండే చోట రెండు గోతుల్లా వున్నై. మా రాకనే గుర్తించకుండా అతను మురళి తయారు చేస్తున్నాడు. అతని చుట్టూ గుట్టలు గుట్టలుగా వెదురు గొట్టాలతో తయారు చేసిన వేణువులే! అతనేం చేస్తున్నాడో అర్థమైంది నాకు.


"బిల్లా" భయంగా పిల్చాను.

యిటు తిరిగాడు.

సరిపోయింది! నేను చేసిన దొంగతనానికి సరిపోయే శిక్ష ఆ చూపుతోనే వేసేసాడు!'

తట్టుకోలేకపోయాను. "యిదిగో నీ మురళి" అన్నాను.

అతను చటుక్కున లేచివచ్చి, నా చేతిలోని



## ప్రశ్నావళి

— కె. రామలక్ష్మి

వి. ఆర్. ఎస్. — సికింద్రాబాదు

ముందుకు సాగడం ఎలా ?

★ విన్నట విషాదాన్ని వెనక్కి వదలడమే — నేడు ముందుకి సాగడం.

జి. ఎల్. ఆర్. — సునాబేడ

ఏమండీ! కృతజ్ఞతకు, కృతఘ్నతకు తేడా ఏమిటి ?

★ కృతజ్ఞత — చేసిన మేలు మరిచి పోక పోవడం. కృతఘ్నత — చేసినమేలు చెప్పి చెప్పి చంపడం!

కె. జి. హెచ్. — కుప్పం

భావ కవిత్వానికి, అభ్యుదయ కవిత్వానికి తేడా?

★ ఏముందీ! ఒక దానికి జనపాలూ మరొక దానికి — దివిటీలూ!

కె. వి. ఎస్. — నరసాపూరు

...ఒక పాటలో హీరోయిన్ పైట లేపేసి వక్ష సంపద తెలుగు ప్రేక్షకులకు చూపించింది. సిగ్గు, శరం, అభిమానం వదిలేసింది. కనీసం సెన్సారు సభ్యులైన మీరు చూసి ఆ దృశ్యం ఎందుకు కత్తిరించలేదు?

★ క్షమించాలి. 1. అందరు సభ్యులూ అన్ని తెలుగు సినిమాలూ చూడరు. 2. వల్గరేసి సభ్యులు చూస్తారు. 3 బాధ్యత అందరిదీ ఎవరిదీ లేదు. 4. ఓట్లు ఎవరికొస్తే వాళ్ళు గెలిచినట్టు ఎలా లెక్కో — కట్సుకీ అంతే. అడవిలో ఏడిస్తే ఎవరి కొడుకువురా ? అని అడిగే దిక్కుంటుందా! రెండు చేతులు కలిస్తే తప్పట్లు. ఒక్క చేత్తో — మొత్తుకోవడమే అవుతుంది. అంచేత అంతా కలసి ప్రేక్షకులనే తప్పు పడుతున్నారు కనుక — అలాంటి దృశ్యాలు చూసి ఈలలు వేసి, తప్పట్లు కొట్టి, డబ్బులు విసిరే కంటే రాళ్ళు విసరండి. తెరలు చించండి. ఏమైనా ఫలితం వుండవచ్చు.

యు. యు. యు. — ఎమ్మిగనూరు

వార్ధక్యం, వివాహం అంతా కోరుతారు. తీరా— పొందాక విచారిస్తారు. ఎందుకని ?

★ ఎందుకేమిటి ? వివాహం బాధ్యతని తలకెత్తితే — వార్ధక్యం సుఖాన్ని దూరం చేస్తుంది — అందుకని !

సి ఆర్. ఎస్. — ఖమ్మం

మగవారి కన్నా ఆడవారిలో అతి వాగుడెక్కువ ఎందుకంటారు?

★ ఇంటి దగ్గిర మగవాళ్ళతో వాగి వాగి అనుకుంటున్నాను శ్రీనివాస్ గారూ (మనలో మనమాట — నాలుగురోడ్ల కూడలిలో, కాఫీ హోటళ్ల ముందు — అంతెందుకు రోడ్డుమీద 'సామూహికంగా' నడుస్తూ చుట్టూ ప్రపంచాన్ని గుర్తించనంతగా గాసిప్‌లో లీనమై పోయేది — మీ మగవాళ్ళే! ఆడాళ్ళ కనీసం ఎవరైనా వింటే నవ్వుతారేమోనని— అటూ యిటూ చూస్తారు! !)

ఎస్. ఆర్ ఆర్. — బైపల్లి

నా స్నేహితుడికి చిన్న సూక్తి చెప్పాను. ఏమిటంటే, నిన్ను ప్రేమించిన వ్యక్తి ఎవరినైనా ప్రేమిస్తే వారి ప్రేమకు అడ్డురాకు. ఇంకొకరిని ప్రేమించిన వ్యక్తిని నీవు ప్రేమించి వారిని వేరు చేయకు. అంటే, 'నీవు బాధపడు గాని యితరులను బాధించకు' అన్నాను. అతను నన్ను వేరేగా భావిస్తున్నాడు.

★ తెలివైన వాడే — తమ స్నేహితుడై వుండి యిట్టే నగ్న సత్యం తెలుసు కున్నాడు!

కె. బి. — తిరువూరు

సమాధానాలు చదువుచున్నంతసేపు మీతో పోట్లాడినట్టుంటుంది. వాటివల్ల బాధపడుతూ వుంటాను. మీ ఎడ్రసు చెప్పండి?

★ మైగాడ్. కొంపకొచ్చి పోట్లాడుతారా?! పోట్లాట — గుడ్ ఫర్‌ది బుర్ర. బ్రెయిన్ సెల్సుని కాస్త ఏక్టివేట్ చేస్తుంది !

జి. వి. ఆర్. — కాకినాడ

ఆస్తి లేదంటూనే — మీరు నాస్తికులా అంటే కాదంటూవుంటారు. దీని భావమేమి - తిరుమలేశ ?

★ ఇలాంటి నేలబారు విషయ సేకరణకి తిరుమలేశుని సాక్ష్యం కావాలా వెంకటేశా! వినలేదా ? తృప్తి అన్నది పేదవాడిని గొప్పవాడిని చేస్తుంది. అసంతృప్తి అన్నది గొప్పవాడినే నిరుపేదను చేస్తుంది. అంచేత తిన తిండీ, కట్ట బట్టా, కాస్త బుర్రలో గుంజా వుండగా ఆస్తి లేదనుకోడం తప్పు కదూ ? !

ఎస్. వి. — ఏలూర్కురు

భర్తను అనుమానాలతో చూసి, లేనిపోని అపోహలతో మనసు పాడుచేసుకొనే ఆడవారికి మీరిచ్చే సలహా ?

★ మగవారు అటువంటి అపోహలకి తావివ్వక నడుచుకోమనే నా సలహా !

సంపూర్ణ సూర్యగ్రహణం చూశారా ?

★ చూశాను. నీళ్లలో నల్ల కళ్ళద్దాలతో, ఫిల్ము నెగెటివ్‌తో + ఉట్టి కళ్ళతో — రవ్వచెక్కులాగా కన్పించాడు సూర్యుడు. ఆ పరమాద్భుతం అరక్షణమైనా చూడాలని — చూశాను. ప్రస్తుతం దాకా — కళ్ళకి ఎప్పుడూ వుండే రోగాలేగాని - కొత్తవేం రాలేదు. (యింకా !!) (బాబూ! యింకా అంటే యింతదాకాననిగాని ఇందిరా కాంగ్రెసని కాదు ! —)

---

మురళి లాక్కొని చూసాడు. దానిని ముద్దు పెట్టుకొని నాకేసి తిరిగాడు. నన్ను గట్టిగా కౌగలించుకొని నా నుదురు చుంబించాడు. తర్వాత నా పాదాలమీద పడి ముద్దు పెట్టుకొని, కన్నీటితో నా పాదాలు తడుపుతూ గొణగసాగాడు.

"నిజంగా నా మురళి నాకు యిచ్చేస్తున్నావా? ఎంత మంచివాడివి ? మూసావా... ఎన్ని వేణువులు తయారుచేసానో! ఒక్కటీ దీనిలా పలకదే! నెల రోజులుగా నాకు, నా పశువులకు, చివరికి ఈ చెట్లకూ మతే లేదనుకో... నా మురళి నిజంగా తెచ్చేసావా ? నీలాంటి ఉదారులుంటారా! నీకెలా కృతజ్ఞతలు తెలపను ?" అంటూ చటుక్కున లేచి, మురళి వాయించడం ప్రారంభించాడు.

లోకం స్తంభించింది కాలం ఆగిపోయింది. పశువులు పరవశంగా అతనికేసే చూస్తున్నాయి. వృక్షాలు తలలూపుతూ, చల్లగాలిని అందిస్తున్నాయి. నెడుంజెళియన్ నా చేతిని నలిపేస్తూ గుడ్లప్పగించి అతన్నే చూస్తున్నాడు.

శ్రీకృష్ణుడూ, గోపికలూ, బృందావనం వరసగా మా కళ్ళముందు కనిపించాయి. ఎంత

## దొంగలకు దొరకనిది

అదృష్టముంటేనోగదా, యిలాటి కళను ఆస్వాదించే భాగ్యం కలిగేది!

వేణుగానం ఆపి అతను, 'చాలా వేళయినట్లుందే! దొరికిందికదాని అదేపనిగా ఊదేశాను. గొడ్లను యిళ్ళకు చేర్చాలి. ఉండనా?' అని అన్నాడు.

అప్పుడు గ్రహించాం ఆకలి అవుతూండటం, చీకటి పడటం!

ఒక మూర్ఖుడు తన మూఢనమ్మకంతో సాధనచేసి ఎటువంటి కళాకారుడయ్యాడు!!

అంత చీకట్లోనూ అతని కళ్ళలోని మెరుపులు మమ్మల్ని ఉత్తేజితుల్ని చేసాయి.

అతను గొడ్లను యింటికి మరల్చాడు.

"ఆ మహానుభావుణ్ణి పోనీయవద్దు. ఆపండి! మనతో తీసుకువెడదాం" అంటూ అతనికేసి కదలబోయాడు నెడుంజెళియన్.

"అతను రాడు! పద! మనం మాత్రమే అదృష్టవంతులం" అంటూ అతన్ని కారు దగ్గరకి తీసుకొచ్చాను.

"ఈ అందమైన అడవిలో, మరో మనోహరమైన పువ్వు పూసింది. దీని సౌకుమార్యం ఎవరు చూడగలరు ? ఎవరానందించగలరు ?" కవిత్వంలో పడ్డాడు మా సంగీత దర్శకుడు!

"ఆ సంగతి ఆ పూవుకు తెలియదు. అది ఎవరికోసమూ పుష్పించలేదు. పుష్పించడం మాత్రం దాని సహజలక్షణం" అంటూ కారు స్టార్టు చేసాను.

### అంకితం

అందరికీ అందుబాటులో వున్న ఉద్యాన వనంలోనే పుష్పించి, తన సొగసుతోను, సువాసనతోను, తెలుగు గుండెలను పరవశం చేసిన పూవు కృష్ణశాస్త్రిగారు. ఆయనకే యిది అంకితం.

— సత్యం